


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 27 మే 2025 6 పేజీలు



## సంపూర్ణ అక్షరాస్యత సాధనకై
# సమిష్టిగా కృషి చేయాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఇందూరు అక్షర లక్ష్మి' యాప్‌ను ఆవిష్కరించిన జిల్లా పాలనాధికారి
- రాష్ట్రంలోనే తొలిసారిగా యాప్ రూపకల్పన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్‌ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా, అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలలోని ప్రతి సభ్యురాలి విద్యార్హతలు గుర్తిస్తూ, నిరక్షరాస్యులుగా ఉన్న వారికి చదవడం, రాయడం నేర్పించాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్రంలోనే తొలిసారిగా సెర్ప్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, సమగ్ర శిక్ష, వయోజన విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఇందూరు అక్షరలక్ష్మి' పేరుతో రూపొందించిన యాప్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఐడీఓసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా యాప్‌ను రూపొందించడం పట్ల కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలలో (మిగతా 2లో)



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను
# అధికారులు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై అర్జీలు అందాయి. ఈ రోజు ప్రజావాణిలో (86) అర్జీలు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారులు సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న 409 అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపడుతూ దరఖాస్తుదారునికి రాత పూర్వకంగా సమాచారం అందించాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసంనకు సంబంధించిన దరఖాస్తులు ఆయా బ్యాంకుల నుండి వెరిఫికేషన్ చేయించాలని, సంబంధిత ఎంపీడీఓలు మానిటరింగ్(మిగతా 2లో)



## లైసెన్స్ సర్వేయర్స్ శిక్షణలో
# ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

లైసెన్సు సర్వేయర్స్ శిక్షణలో ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలని, శిక్షణ అనంతరం ప్రభుత్వ పరంగా విధులు నిర్వహించవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెండు నెలల పాటు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లైసెన్సు సర్వేయర్లకు రెండు నెలల పాటు ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న శిక్షణలో (మిగతా 2లో)

## తెలంగాణ అవతరణ దినోత్సవ
# వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. జూన్ 2న నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, వ్యవసాయం, వైద్యారోగ్యం (మిగతా 2లో)



# హిందూ సమాజం సంఘటితం కావాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా (మిగతా 2లో)

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకై సమిష్టిగా కృషి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

సుమారు 3.40 లక్షల మంది సభ్యులు కొనసాగుతున్నారని కలెక్టర్ గుర్తు చేశారు. ఇందూరు అక్షర లక్ష్మి యాప్ ద్వారా సీ.సీలు, వీ.ఓ.ఏ ల సహాయంతో ప్రతి ఎస్.హెచ్.జీ సభ్యురాలి విద్యా సంబంధిత వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరక్షరాస్యులుగా గుర్తించబడిన వారికి అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాల్లో అక్షరాస్యతా కేంద్రాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి లోపు చదువుకున్న వారిని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షలు రాయించడం, ఎస్ ఎస్ సి ఉత్తీర్ణులైన వారిని ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాయించడం జరుగుతుందని తెలిపారు. గణాంకాల ప్రకారం జిల్లాలో మహిళల అక్షరాస్యత 55 శాతంగా ఉందని, సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం అమలు ద్వారా నూటికి నూరు శాతం మహిళా అక్షరాస్యత సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నిర్ణీత కాల వ్యవధిని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కలిసి కట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. 2026 మార్చి నెలలో జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల సమయం నాటికి స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను ఓపెన్ ఎగ్జామ్స్ కు సన్నద్ధం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, ఏ.పీ.డీ రవీందర్, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వయోజన విద్యా సంయుక్త సంచాలకులు గోవింద్ రావు, స్వయం సహాయక మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో విషాదం..

# కరెంట్ షాక్ తో అటెండర్ మృతి

**సూర్య- బిక్కనూర్**



మరో వారం రోజుల్లో కళాశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మండల కేంద్ర శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మరియు పాఠశాలలో సోమవారం విషాదం చోటుచేసుకుంది. కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిన అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న దోమకొండ కు చెందిన దోమకొండ లింగం(35) అనే వ్యక్తి కళాశాలలో విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. కళాశాల సిబ్బంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కళాశాలలో ఉన్న వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేయడానికి అటెండర్లు లింగం,భాస్కర్ ఎలక్ట్రీషన్ ఆరోజ్ లు ఉదయం ఇనుప నిచ్చన వేసుకొని ట్యాంకును శుభ్రం చేయడానికి వెళ్లగా ఇనుప నిచ్చన పట్టుకున్న లింగం పైన ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లను గమనించకపోవడంతో ఇనుప నిచ్చెన వైర్లకు తాకడంతో లింగం విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతిచెందగా, ఎలక్ట్రీషన్ ఆరోజ్ కు గాయాలు కాగా, భాస్కర్ కు ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డాడు. వెంటనే అటెండర్ భాస్కర్ విషయాన్ని ప్రిన్సిపాల్ రఘుకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ప్రిన్సిపాల్ పోలీసులకు, విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించారు. ఎస్సై ఆంజనేయులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అలాగే గాయపడ్డ ఎలక్ట్రీషన్ ఆరోజ్ ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆర్డిఓ వీణ, ఇంచార్జ్ డిప్యూటీ తాహసిల్దార్ శృతి ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు త్వరితగతిన నిర్మించుకోవాలి..

**సూర్య రాజంపేట**



లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని కాంగ్రెస్ కిసాన్ విభాగం రాజంపేట మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని దళితవాడలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రం, యువ నాయకుడు మాజీ వార్డు మెంబర్ ఇమ్రాన్ అలీ.రమేష్. నాయకులు.లబ్ధిదారులు  తదితరులున్నారు పాల్గొన్నారు..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ ముచ్కూర్ ప్రభుత్వ పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులు 21 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముచ్కూర్ గ్రామంలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-2004 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థి,విద్యార్థులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.




# విద్యుత్ ఘాతంతో వెల్డింగ్ మెకానిక్ మృతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో మమ్మద్ అజీజ్ 33 అనే యువకుడు సోమవారం విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన ఇతను గత నాలుగు సంవత్సరాల నుండి లింగంపేట్ మండల కేంద్రంలోని వెల్డింగ్ షాప్ నడుపుకుంటూ జీవించే వాడు సోమవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు సరఫర అయి స్పృహ కోల్పోయాడు అది గమనించిన తమ్ముడు అంజద్ ప్లగ్గులో నుండి వెల్డింగ్ వైర్ తీసివేసి అతనిని వైద్య నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి చికిత్సలు నిర్వహిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి భార్య అమ్రిన్ బేగం,కూతురు మదియా ఫాతిమా 8 సంవత్సరాలు,కుమారులు మహ్మద్ అజాన్,5 సంవత్సరాలు,మమ్మద్ అయాన్ 2 సంవత్సరాలు, అజీజ్ మృతితో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇనాందార్ గల్లీలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# ప్రమాదవశాత్తు ఒకరు మృతి.

**సూర్య- నవీపేట్**



కమలాపూర్ గ్రామానికి చెందిన బొలుమల్ల రాజు సోమవారం బాసర గంగా హారతి ఘాట్ వద్ద పుణ్య స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరి నది నీటిలో మునిగి మృతి చెందాడు. బాసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎక్సెల్‌ను ఢీకొన్న బైక్ మహిళా మృతి

**సూర్య/మాచారెడ్డి**



:టీవీఎస్ ఎక్సెల్‌ను బైక్ ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన మాచారెడ్డి మండలం చిన్న లచ్చాపేట గ్రామ స్టేజీ వద్ద సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న లచ్చాపేట గ్రామానికి చెందిన బూస నారాయణ తన కూతురు సులోచన, మనవళ్లు అన్వేష్, మహేష్‌లతో కలిసి మాచారెడ్డి నుంచి టీవీఎస్ ఎక్సెల్‌పై లచ్చాపేట్?కు వెళ్తున్నారు. బస్టాండు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న బైక్? ఎక్సల్ వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో ఎక్సల్?పై వెళ్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సులోచన(26) మృతి చెందింది. ఇద్దరు చిన్నారులకు, మృతురాలి తండ్రికి చికిత్స కొనసాగుతోంది. మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో శిక్ష

**సూర్య బాల్కొండ:**



బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో స్పెషల్ డ్రైవర్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని కౌన్సిలింగ్ చేసి కోర్టు ఎదుట హజరపరచగా రాజు సిద్రం పంచల్ తండ్రి సిద్ధం పంచల్ వయసు 22 సంవత్సరాలు కులం లోహర్ వృత్తి లేబర్ గ్రామము తమ్లూర్ దెగళూరు మండలం, టీ. ప్రవీణ్, తండ్రి గంగారం, వయసు 42 గ్రామం బాల్కొండ కోర్టు రెండు రోజుల సాధారణ జైలు శిక్షను ఆర్మూర్ సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ శ్రీ గట్టు గంగాధర్ శిక్ష విధించినారు అని ఎస్సై బి. నరేష్ బాల్కొండ తెలిపినారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

చేయాలని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్క్ అవుట్ త్వరగా ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతీ నియోజక వర్గంలో లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల మంజూరు చేపట్టాలని అన్నారు. భూ గర్భ జలాల పెంపునకు ప్రతీ గ్రామంలో ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్ లను ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ ,పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజి తరువాయి)

తదితర శకటాలను ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫంలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హిందూ సమాజం సంఘటీతం కావాలి

(మొదటి పేజి తరువాయి)

ఎమ్మెల్యే  మాట్లాడుతు మనవులు ప్రశాంత జీవితాన్ని గడపడానికి దైవ మార్గం ఒక్కటే సరైనది అన్నారు.  హిందువులుగా ప్రతి ఒక్కరు ఐక్యతతో మన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ భావి తరాలకు వాటిని అలవాటు చేయాలని సూచించారు. హిందూ దేవాలయలపై, జరుగుతున్నా దాడులను హిందువులంత ముక్తాకంఠంతో ఖండించాలని ఆలయాల పునః నిర్మానికి పాటుపడాలని విజ్ఞప్తి చేసారు. దేవాలయాల అభివృద్ధికి తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేసారు. అనంతరం దేవాలయ ట్రస్ట్ సభ్యులను ఎమ్మెల్యే  సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,వడ్డీ మోహన్ రెడ్డి,ధన్ పాల్ దత్తాత్రి మాస్టర్ శంకర్, లఖీషెట్టి శ్రీనివాస్,రామ్ స్వరూప్ దాలియా, కమల్ ఇనని తదితరులు పాల్గొన్నారు

# లైసెన్స్ సర్వేయర్స్ శిక్షణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

ప్రతీ అంశాన్ని శిక్షకుల నుండి తెలుసుకోవాలని, శిక్షణ తరువాత ప్రభుత్వ పరంగా విధులు బాధ్యతతో నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 131 మందికి శిక్షణ ఇస్తున్నామని, ప్రతీ రోజు ఉదయం పూట తరగతి గదిలో థియరీ, మధ్యాహ్నం పూట ప్రాక్టికల్ నేర్చుకోవలసి ఉంటుందని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న పట్టాదారుని యొక్క భూములకు సంబంధించిన కొలతలు, మ్యాప్ లు ప్రభుత్వ పరంగా తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహిస్తారని తెలిపారు. శిక్షకులు అన్ని అంశాలను బోధించాలని తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, నిజాం కాలంలో భూముల కొలతలు కోలవడం జరిగాయని, మళ్ళీ 1989-90 సంవత్సరంలో భూముల హక్కులను అప్ డేట్ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్ లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. శిక్షణ పొందిన తర్వాత ప్రభుత్వ పరంగా బాధ్యతతో విధులు నిర్వర్తించవలసి ఉంటుందని తెలిపారు. దీని వలన రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. అనంతరం శిక్షణ మెటీరియల్ శిక్షణ సర్వేయర్ లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూ కొలతల సహాయ సంచాలకులు శ్రీనివాస్, డిప్యూటీ సర్వేయర్స్, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి లేని పాఠశాలల పై చర్యలు తీసుకోండి

**- విద్యార్థి సంఘ నాయకుల డిమాండ్**

**సూర్య- బాన్సువాడరూరల్.**

జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రచారాలు కొనసాగిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. బాన్సువాడ పట్టణంలో శ్రీ చైతన్య,అర్బర్ హైట్స్,మదిన పబ్లిక్ స్కూళ్లలు ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు కొనసాగిస్తున్నారని ఆరోపించారు.అనుమతులు లేని ఈ మూడు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించవద్దని సూచించారు. (A.I.S.B) (BC.VS) (T.N.S.F) (G.S) (A.I.P.S.U) విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సమావేశానికి (%సా.×.నా.దీ%) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అధ్యక్షత వహించగా పలు



విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. బాన్సువాడ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్,అర్బర్ హైట్స్ స్కూల్,మదీనా పబ్లిక్ స్కూళ్లు ప్రభుత్వం నుంచి ఎటువంటి పర్మిషన్లు లేకుండానే అడ్మిషన్లు ప్రారంభిస్తూ,ప్రచారాలు కొనసాగిస్తూ కరపత్రాలతో, హోర్డింగ్ లతో ,ఫ్లెక్సీలతో విద్యార్థుల తల్లి,దండ్రులను మభ్యపెట్టి మోసం చేస్తున్నారన్నారు. బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారికి వివరణ కోరగా బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్,అర్బర్ హైట్స్ స్కూల్,మదీనా పబ్లిక్ స్కూళ్ళకి ఎలాంటి పర్మిషన్ లేదని, జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి ఈ మూడు స్కూళ్లకి ఎటువంటి ధ్రువీకరణ ఇవ్వలేదని ఆయన చెప్పడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చదివిస్తే విద్యార్థులు పూర్తిగా నష్టపోతారని ఏదైనా పై ఉన్నత చదువులు చదవడానికి స్టడీ సర్టిఫికెట్ అవసరంఅని, విద్యార్థులే నష్టపోతారని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలన్నారు.జిల్లా ఉన్నత అధికారులు, జిల్లా విద్యాధి కారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో (AISB) (TNSF) (BC.VS) (GS) (AIPSU) విద్యార్థి సంఘాంల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు బైరాపూర్ రవీందర్ గౌడ్,దత్తు,పుట్ట భాస్కర్, రాంచందర్ నాయక్,గోపాల్ సింగ్,పృధ్వి రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవాలి

**సూర్య,భీమ్‌గల్**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ ఏకాభిప్రాయంతో గ్రామా,మండల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవాలని బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షకులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ సూచించారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.ప్రజల సమస్యలను తీర్చలేకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యుల ప్రభుత్వం అని సకలజనుల మేలుకొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వమందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చూసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని పిలుపునిచ్చారు.



అవసరమైన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నామని అర్హత ఉన్న ఏ ఒక్కరిని వదలకుండా సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని రేషన్ కార్డులో మార్పులు చేర్పులు జరుగుతున్నాయని ఇప్పటికే ఎంతోమంది పేర్లు రేషన్ కార్డులలో చేర్చబడ్డాయని తెలిపారు. అనంతరం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో తాను ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీని నమ్మి వేల మంది ఓట్లు వేశారని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుండి ప్రజలు ఎంతో ఆశిస్తున్నారని వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీదనే ఉన్నదని అన్నారు.భారీ వర్షాలకు కొనుగోలు జరుగుతున్న సమయంలోనే వరి ధాన్యం తడిసిపోయిందని తడిసిన ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ మేరకు అధికారులకు స్పష్టంగా ఆదేశాలు ఉన్నాయని వర్షంలో కూడా ఇప్పటివరకు కొనుగోళ్లు ఆగలేదని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు తర్వాత వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయని త్వరలోనే బోనస్ కూడా రైతులకు అందుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు త్వరితగతిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందుతున్నాయని ప్రజలంతా ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి, పట్టణ అధ్యక్షుడు జే జే నర్సయ్య, అనంతరావ్, కుంట రమేష్, మల్లెల లక్ష్మణ్, కన్నె సురేందర్,కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలేపు నర్సయ్య , ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు, బీసి ఎస్సి ,ఎస్టి ,మైనారిటీ అనుబంధ సంఘాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

**సూర్య- బాన్సువాడరూరల్.**



బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో బుధవారం జరగనున్న అంబేద్కర్ఆవిష్కరణవిజయవంతం చేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య కోరారు. సోమవారం బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య జిల్లా అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు గైని రవి అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు మాట్లాడుతూ బాన్స్ వాడ మండలం లోని కోనాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ బుధవారం 11 గంటలకు ఉంటుందని తెలిపారు. విగ్రహా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, ఉమ్మడి జిల్లాల డిసిసిబి మాజీ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి అంబేద్క ర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంత రాజ్ కుమార్ విచ్చేస్తున్నట్లు వారు తెలిపారు బాన్సువాడ మండలం , మరియు డివిజన్లోని అంబేద్కర్ సంఘ సభ్యులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల ప్రజలు హాజరై విగ్రహాఆవిష్కారణ సభను విజయవంతం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిలు దుర్కి సురేష్ చిన్న సాయిలు బక్రీ సాయిలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలి

**- జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వి. విక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యం ను త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలనీ అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సోమవారం సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లోనీ వరి పంటను వీలయినంత తొందరగా తూకం వేసి ట్యాబ్ ఎంట్రీ చేసి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోతున్నదని, రైతులకు టార్పాలిన్ లను అందించాలని కేంద్రం ఇంచార్జీలను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, రైతులు, కేంద్రం ఇంచార్జీ లు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లకు మరమ్మత్తులు చేయించి లబ్ధిదారులకు అందించాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను మరమ్మత్తులు చేపట్టి వెంటనే లబ్ధిదారులకు అందించాలని పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు డిమాండ్ చేశారు. సోమవారం బి ఆర్ ఎస్ పట్టణ నాయకులతోపాటు లబ్ధిదారులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అక్కడే ఉన్న ఆర్డీవో వీణ, ఇన్చార్జి డిప్యూటీ తాహసిల్దార్ శృతిలకు త్వరగా మరమ్మత్తు పనులు చేపట్టి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ 2023 సంవత్సరం ఏడవ తేదీ పదవ నెల రోజు లబ్ధిదారులకు ఆర్డర్ కాపీ అందజేయడం జరిగిందని, కానీ ఎన్నికల కోడ్ రావడంతో లబ్ధిదారులు గృహప్రవేశం చేయలేకపోయారని, దీంతో అక్కడ విద్యుత్ కలెక్షన్లతోపాటు మంచినీటి కనెక్షన్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో ఇప్పటివరకు ఎవరు పట్టించుకోలేదని, ఇప్పటికైనా విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి, డబుల్ బెడ్ రూమ్ ల మరమ్మత్తులు చేపట్టి వెంటనే లబ్ధిదారులకు అందించాలన్నారు. లేనిచో బిఆర్ఎస్ పార్టీ లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ సీనియర్ నాయకులు బోండ్ల రామచంద్రం, సరస్వతి ప్రభాకర్, ఉప్పరి సాయిలు, చంద్రం, రవి, బసవయ్య, రాయరపు శ్రీనివాస్, యాదగిరి, లబ్ధిదారులు ఉన్నారు.

## పండించిన ధన్యాన్ని కొనుగోలు చేయకుంటే ఉద్యమిస్తాం

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు**

**సూర్య - మోపాల్**



రైతులు పండించిన ధన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి, లేని పక్షంలో ఉద్యమిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులకర్ణి అన్నారు. మొలకేత్తిన ధన్యాన్ని ప్రదర్శిస్తూ నాయకులు రైతులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ రైతన్నల భాదలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. జిల్లాలో ఇప్పటి వరకు 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా ఇంకా 3 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధన్యాన్ని రోడ్డు పైనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం మొలకెత్తుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కర్ లక్షి నారాయణ, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి,కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హరీష్ రెడ్డి,శంకర్ రెడ్డి,నాయిడి రాజన్న, జెనర్ధన్, బొబ్బిలి వేణు గోపాల్,గిరి, ఆమందు విజయ్ కృష్ణ,శివనూరు భాస్కర్,శ్రీధర్ గుప్తా,మఠం పవన్,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం.

**సూర్య- బాన్సువాడరూరల్.**



బాన్సువాడ డివిజన్ ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీని నూతనంగా ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థకు చెందిన నాయకులు అయ్యల సంతోష్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల కిందట డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారన్నారు. ప్రతి డివిజన్లో కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలపడంతో బాన్సువాడ సబ్ కలెక్టర్కూడా వినతి పత్రం అందజేశామన్నారు. గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోఅందజేయబడుతున్న అన్ని పథకాలను ఈ కమిటీ పర్యవేక్షించుటకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని బాన్స్వాడ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేయడానికి సహకరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంత్, ప్రశాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా మారిన గోపాలమిత్ర భవన నిర్మాణాలు

## - మండలానికి నాలుగు సెంటర్లు మంజూరు

**సూర్య/సదాశివనగర్**

పాడి పరిశ్రమ రంగాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో గతంలో గ్రామాలకు గోపాలమిత్ర సెంటర్లను మంజూరు చేశారు. ఇందులో భాగంగా గ్రామాలలో ఉన్న పశువుల వైద్యం కోసం చేపట్టిన భవన నిర్మాణాలు నేడు ప్రశ్నార్థకంగా మారాయి. సదాశివ నగర్ మండలంలో ఉత్తునూరు, ధర్మారావు పేట్ ,కల్వరాల్ , పద్మాజి వాడి గ్రామాలకు గోపాలమిత్ర భవనాలు మంజూరయ్యాయి. ఇందులో ఉత్తనూర్ గ్రామంలో గోపాలమిత్ర భవనం పూర్తి కాగా ప్లాస్టింగ్ గాని ఇతర పనులు పెండింగ్లో ఉన్నాయి. ధర్మారావు పేటలో నిర్మాణం సగానికి ఆగిపోగా కల్వరాల్ పద్మాజివాడి లో ఇంకా నిర్మాణాలు చేపట్టలేదు. గత 15 సంవత్సరాల క్రితం మంజూరైన నాలుగు సెంటర్లకు రెండు చోట్ల భవన నిర్మాణాలను చేపట్టి ఒకటి కూడా పూర్తి చేయకుండానే వదిలేశారు. వీటి కోసం మంజూరైన నిధులు సరిపోకపోవడం వలన నిర్మాణాలను చేపట్టలేదని తెలిసింది . పాడి రైతులకు అందుబాటులో గోపాలమిత్ర సెంటర్లు ఉండడం వలన పాడి పశువుల అభివృద్ధి అభివృద్ధి జరగడానికి వీలుంటుందని మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయకుండా వదిలేయడంపై పాడి రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు . దీనిని పట్టించుకునే నాధుడే లేడని వాపోతున్నారు. ఇన్ని సంవత్సరాలైనా పనుల్లో పురోగతిలేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పనితీరు ఉందని అంటున్నారు .పాలకులు అధికారులు ఇలాంటి వాటిపై దృష్టి సారించి పనులు పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు



.

ఏడి దృష్టికి తీసుకెళ్తా.......డాక్టర్. రాంప్రసాద్ ,మండల పశు వైద్యాధికారి:గోపాలమిత్ర భావన నిర్మాణాల విషయాన్ని సంబంధిత ఏడి దృష్టికి తీసుకెళ్తాం. గోపాలమిత్ర భవన నిర్మాణాలు ఏర్పాటయితే పాడి రైతులకు సౌకర్యంగా ఉంటుంది. ఉత్తునూరులో భవన నిర్మాణం పూర్తికాగా ధర్మారావుపేటలో సగం వరకు పనులు జరిగాయి. కల్వారాల పద్మాజివాడి గ్రామాలలో భవన నిర్మాణాల కోసం కావలసిన భూమి గురించి గ్రామస్తులతో మాట్లాడుతాం.

# కార్యకర్తను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్

**సూర్య- బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలం బోర్లం గ్రామ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త సయ్యద్ దిల్దార్ ఇటీవల ప్రమాదానికి గురికావడంతో కాలువిరిగింది. సోమవారం బాన్సువాడ ఏఎంసీ చైర్మన్ మంత్రి అంజవ్వగణేష్ వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాల సహాయ సహకారలు అందిస్తామన్నారు. బోర్లం గ్రామానికి విచ్చేసిన ఏఎంసీ చైర్మన్ మంత్రి అంజవ్వగణేష్, నిజాం సాగర్ ప్రాజెక్ట్ మాజీ డిసి చైర్మన్ మాలెపు వెంకట్ రెడ్డిని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోలశ్రావణి దేవేందర్ రెడ్డి, మాజీఎంపిటిసి సభ్యులు మన్నె విట్టల్ మలిదశ ఉద్యమ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులుపెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ ఎర్రోళ్ల సాయిలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాదిరెడ్డి రమేష్, మాజీ సదర్స్ షేక్ మహబూబ్, సయ్యద్ అహ్మద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమ్మరి నర్సింలు, పోతురాజు లింగం, సయ్యద్ మంజూర్, తుక్కిని గంగారం, షేక్ హమీద్, బోడ లక్ష్మణ్, మన్నె రాములు, బేగరి గంగారం, సయ్యద్ పర్వేస్, సయ్యద్ అవేస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

## - డి ఎల్ పి ఓ

**సూర్య- బిక్కనూర్**



తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం మండల కేంద్రం లోని ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డి ఎల్ పి ఓ శ్రీనివాస్ సూచించారు. సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు తమకు ఏమైనా సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని, సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరిస్తారని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఇంచార్జ్ డిప్యూటీ తాహసిల్దార్ శృతి, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

# మాగిలో రసవత్తరంగా కుస్తీ పోటీలు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మాగి గ్రామంలో సోమవారం కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. కుస్తీ పోటీల్లో జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి కర్ణాటక, మహారాష్ట్రల నుండి మల్లయోధులు అధిక సంఖ్యలో తరలిరావడంతో కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి.కుస్తీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ నగదు బహుమతిని అందజేశారు ఈ కార్యక్రమంలో గుర్రపు శ్రీనివాస్ మెంగారం శ్రీనివాస్,జగన్, గంగారాం లతోపాటు గ్రామ పెద్దలు గ్రామస్తులు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# ఈ నెల 28న బాసర త్రిబుల్ ఐటీలో ప్రవేశానికి నోటిఫికేషన్

**సూర్య- నవీపేట్**




బాసరలోని ( Basara ) రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) 2025-26 లో ప్రవేశానికి నోటిఫికేషన్ ( Notifications ) విడుదల కానుందని విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. 6 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్లో ( B.Tech ) ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ను ఈనెల 28న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రవేశాల షెడ్యూల్ త్వరలో విశ్వవిద్యాలయ వెబ్సైట్లో వివరాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు . వివరాలకు, తాజా సమాచారం కోసం విశ్వవిద్యాలయ అధికారిక వెబ్సైట్ను www.rgukt.ac.in సందర్శించాలని సూచించారు.

# నేడు మండలానికి రానున్న ఎమ్మెల్యే

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల రఘుపతి రెడ్డి గార్డెన్ లో మంగళవారం మధ్యాహ్నం నవీపేట్, రెంజల్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రివర్యులు బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సమావేశానికి రెండు మండలాల ముఖ్య నాయకులతో పాటు కార్యకర్తలు హాజరుకావాలని పట్టణ అధ్యక్షుడు నేతికుంట భగవాన్ తెలిపారు.

# డిగ్రీ ఫలితాలు విడుదల

## - ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డి(స్వయం ప్రతిపత్తి ) ఏప్రిల్ / మే-2025న నిర్వహించిన డిగ్రీ రెండవ, నాల్గవ సెమిస్టర్ (రెగ్యులర్ ) మరియు ప్రథమ, తృతీయ (బ్యాక్ లాక్ )పరీక్ష ఫలితాలను సోమవారం తెవివి పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్ మరియు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. విజయ్ కుమార్ ఫలితాలను వెలువరించినట్టు కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె. కిష్టయ్య తెలిపారు. ఈ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించటంతో పాటుగా 10 కి 10 జిపిఏ సాధించిన 5 మంది విద్యార్థులను, 9.5 కి పైగా జిపిఏ సాధించిన 50 మంది విద్యార్థులను, 9 కి పైగా జిపిఏ సాధించిన 25 విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ శాంతాబాయి (తెవివి ) ఎన్. రాములు, ఏ.రాజేందర్ పాల్గొన్నారు.

# రైతులకు జీలుగ విత్తనాలు

# పంపిణీ చేసిన మాల్ తుమ్మెద సొసైటీ చైర్మన్

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



వర్షాకాలంలో రైతులు భూమికి సాంద్రతను ఇచ్చే పచ్చి రొట్టె విత్తనాలను సాగు చేసుకోవాలని మాల్ తుమ్మెద సొసైటీ చైర్మన్ దుం దిగళ్ళ నర్సింలు అన్నారు. సోమవారం మాల్ తుమ్మెద సొసైటీ కార్యాలయంలో రాయితీపై వచ్చిన జీలుగా విత్తనాలను మండల వ్యవసాయ అధికారి, సాయికిరణ్, సైటీ డైరెక్టర్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ దుండిగళ్ళ నర్సింలు మాట్లాడుతూ జీలుగా విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో వ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్ద ధ్రువీకరణ పత్రాలు రాయించుకొని తీసుకోవాలన్నారు. రైతులు 30 కిలోల జీలుగా విత్తనాల బస్తాను రాయితీపై 2,137 రూపాయలు చెల్లించి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వంశీకృష్ణ గౌడ్, సొసైటీ సీఈవో సందీప్ రైతులు ఉన్నారు.

# నేడు నిజాంసాగర్ లో అఖిలపక్షం ధర్నా

**సూర్య నిజాంసాగర్**



నేడు నిజాంసాగర్ మండల కేంద్రంలో ఉదయం 10.30 గంటలకు అఖిలపక్షం ధర్నా నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ తెలిపారు.ఈ ధర్నా రైతుల హక్కుల కోసం,నిజాంసాగర్ ప్రాజెక్టు భూముల రక్షణ కోసం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.తమ భూములను కాపాడుకోవడానికి ఈ ధర్నా నిర్వహిస్తున్నారు ఈ ధర్నాలో పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.పార్టీ పరంగా కాకుండా ప్రజల హక్కుల కోసం మనం చేసే ఉద్యమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు తగిన సమయానికి ధర్నా ప్రాంగణానికి చేరుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పలు పరామర్శలు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్వ గంగాధర్(గంగారెడ్డి ) ఇటీవల మరణించడంతో సోమవారం రోజున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కోర్వ గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టి నాయకులు సాలుగారి సాయన్న గారి తల్లి భూలక్ష్మి ఇటీవల మరణించడంతో సోమవారం రోజున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సాలుగారి సాయన్న కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్, ఎ ఎం సి డైరెక్టర్లు రాజలింగం,బాగా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కోర్వ రాజేంద్రప్రసాద్ , మాజీ కార్పొరేటర్ కోర్వ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

## - మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయిసింగ్

**సూర్య నిజాంసాగర్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయిసింగ్ అన్నారు. సోమవారం మహమ్మద్ నగర్ మండలంలోని గిర్ని తండా లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు.జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సంతోష్ రాథోడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు నాయక్, మోతిలాల్ గంగారాం, డాన్సిన్ రాములు, సురే కళ్యాణ్, పార్శ్వ, శీను సక్రం, రవీందర్, రాజు, గణ, సర్దార్ లతోపాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


## సరస్వతి నదిలో పుణ్యస్నానాలు చేసిన

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్

### - 150 వాహనాల కాన్వాయితో కాళేశ్వరం బయలుదేరిన ఎమ్మెల్యే







**సూర్య ఎల్లారెడ్డి**

సరస్వతి నదిలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ సోమవారం పుణ్యస్నానాలు చేశారు. భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి నది పుష్కర మహోత్సవాలకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి 150 వాహనాలలో కార్యకర్తలతో తరలి వెళ్లారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాళేశ్వరం లోని త్రివేణి సంగమంలో పుష్కర ఘాట్లో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ముక్తీశ్వరస్వామి వారినీ,మరియు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ కాళేశ్వరంలోని త్రివేణి సంఘంలో సరస్వతీ పుష్కరాల సమయంలో పవిత్ర నదుల్లో స్నానం చేయడం అరుదైన అదృష్టం అని అన్నారు. ఎల్లారెడ్డి నియోజక వర్గ ప్రజలు,రైతులు పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో ఆరోగ్యాంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ శాంతితో, భక్తిశ్రద్ధలతో పుష్కర ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాటాకుల వినోద్ గౌడ్,ఎల్లారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి,గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్,ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తామాల ప్రశాంత్ గౌడ్,జడ్పిటిసిలు, సామేల్,ఉషా గౌడ్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,గాదే తిరుపతి,సంఘుని పోచయ్య, మంచిర్యాల విద్యాసాగర్,బాల్రాజ్,తో పాటు నియోజకవర్గ



కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

**సూర్య- బాన్సువాడరూరల్.**

బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో బుధవారం జరగనున్న అంబేద్కర్ఆవిష్కరణవిజయవంతం చేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య కోరారు. సోమవారం బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య జిల్లా అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు గైని రవి అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు మాట్లాడుతూ బాన్స్ వాడ మండలం లోని కోనాపూ ర్ గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ బుధవారం 11 గంటలకు ఉంటుందని తెలిపారు. విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, ఉమ్మడి జిల్లాల డిసిసిబి మాజీ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి అంబేద్క ర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంత రాజ్ కుమార్ విచ్చేస్తున్నట్లు వారు తెలిపారు బాన్సువాడ మండలం , మరియు డివిజన్లోని అంబేద్కర్ సంఘ సభ్యులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల ప్రజలు హాజరై విగ్రహఆవిష్కారణ సభను విజయవంతం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిలు దుర్కి సురేష్ చిన్న సాయిలు బక్రీ సాయిలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలి

### - జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వి. విక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యం ను త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలనీ అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సోమవారం సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లోనీ వరి పంటను వీలయినంత తొందరగా తూకం వేసి ట్యాబ్ ఎంట్రీ చేసి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోతున్నదని, రైతులకు టార్పాలిన్ లను అందించాలని కేంద్రం ఇంచార్జీలను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, రైతులు, కేంద్రం ఇంచార్జీ లు పాల్గొన్నారు.

## పండించిన ధన్యాన్ని కొనుగోలు చేయకుంటే ఉద్యమిస్తాం

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు

**సూర్య - మోపాల్**

రైతులు పండించిన ధన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి, లేని పక్షంలో ఉద్యమిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులకర్ణి అన్నారు. మొలకేత్తిన ధన్యాన్ని ప్రదర్శిస్తూ నాయకులు రైతులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ రైతన్నల భాదలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. జిల్లాలో ఇప్పటి వరకు 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా ఇంకా 3 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధన్యాన్ని రోడ్డు పైనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం మొలకెత్తుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కర్ లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి,కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హరీష్ రెడ్డి,శంకర్ రెడ్డి,నాయిడి రాజన్న, జెనర్ధన్, బొబ్బిలి వేణు గోపాల్,గిరి, ఆమందు విజయ్ కృష్ణ,శివనూరు భాస్కర్,శ్రీధర్ గుప్తా,మఠం పవన్,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం.

**సూర్య- బాన్సువాడరూరల్.**

బాన్సువాడ డివిజన్ ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీని నూతనంగా ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థకు చెందిన నాయకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల కిందట డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారన్నారు. ప్రతి డివిజన్లో కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలపడంతో బాన్సువాడ సబ్ కలెక్టర్కూడా వినతి పత్రం అందజేశామన్నారు. గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోఅందజేయబడుతున్న అన్ని పథకాలను ఈ కమిటీ పర్యవేక్షించుటకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని బాన్స్వాడ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేయడానికి సహకరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంత్, ప్రశాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ ఆస్పత్రిలో అగ్నిమాపక శాఖ విస్తృత తనిఖీలు

**సూర్య ఇందూర్**

నగరంలో పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలపై అగ్ని మాపకశాఖ విస్తృత తనిఖీలు నిర్వహించింది. సోమవారం జిల్లాలోని మెడికవర్, ప్రుడెన్స్ ఆసుపత్రులను అగ్ని మాపకశాఖ,వైద్య శాఖ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనికీలో ఆసుపత్రి అనుమతి పత్రాలను పరిశీలించారు. అలాగే బృందం ప్రతి హాస్పిటల్లో తనిఖీ జాబితా (చెక్లిస్ట్) ఆధారంగా పరిశీలనలు జరిగాయి. తనిఖీల్లో కొన్ని లోపాలు గుర్తించబడ్డాయని తెలిపారు. ముఖ్యంగా అగ్నిప్రమాద నివారణ పరికరాల నిర్వహణ, అత్యవసర నిష్క్రమణ మార్గాల నిర్దిష్టత, సిబ్బంది అవగాహనలో లోపాలు ఉన్నాయి. గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేసి, అగ్నిప్రమాద భద్రతా నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులకు సూచించినట్లు తెలిపారు.



## బడులు మొదలయ్యే నాటికి దుస్తులు అందజేయాలి'

**సూర్య రాజంపేట**

రాజంపేట ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టేందుకు అవసరమైన వస్త్రం సోమవారం రాజంపేట మండల విద్యావనరుల కేంద్రానికి చేరింది. ఎంపీడీఓ రఘురాం ఆధ్వర్యంలో ఐకేపీ సిబ్బందికి వస్త్రాలను అందజేశారు. బడులు మొదలయ్యే నాటికి విద్యార్థులకు యూనిఫాంలు అందించాలని వారికి సూచించారు.

## డబుల్ బెడ్ రూమ్ లకు మరమ్మత్తులు చేయించి లబ్ధిదారులకు అందించాలి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను మరమ్మ త్తులు చేపట్టి వెంటనే లబ్ధిదారులకు అందించాలని పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు డిమాండ్ చేశారు. సోమవారం బి ఆర్ ఎస్ పట్టణ నాయకులతోపాటు లబ్ధిదారులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అక్కడే ఉన్న ఆర్డీవో వీణ, ఇన్చార్జి డిప్యూటీ తాహసిల్దార్ శృతిలకు త్వరగా మరమ్మత్తు పనులు చేపట్టి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ 2023 సంవత్సరం ఏడవ తేదీ పదవ నెల రోజు లబ్ధిదారులకు ఆర్డర్ కాపీ అందజేయడం జరిగిందని, కానీ ఎన్నికల కోడ్ రావడంతో లబ్ధిదారులు గృహప్రవేశం చేయలేకపోయారని, దీంతో అక్కడ విద్యుత్ కలెక్షన్లతోపాటు మంచినీటి కనెక్షన్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో ఇప్పటివరకు ఎవరు పట్టించుకోలేదని, ఇప్పటికైనా విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి, డబుల్ బెడ్ రూమ్ ల మరమ్మత్తులు చేపట్టి వెంటనే లబ్ధిదారులకు అందించాలన్నారు. లేనిచో బిఆర్ఎస్ పార్టీ లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ సీనియర్ నాయకులు బోండ్ల రామచంద్రం, సరస్వతి ప్రభాకర్, ఉప్పరి సాయిలు, చంద్రం, రవి, బసవయ్య, రాయరపు శ్రీనివాస్, యాదగిరి, లబ్ధిదారులు ఉన్నారు.